జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 2 | మార్చి | 2026 ◆ పేజీలు : 7

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**పాల్వంచ ,మార్చి1, ప్రజాజ్యోతి** ఈనెల2 న సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.





## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- చర్లలో రూ. 10.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాల్వంచ, మార్చి 1ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవిన్యూ, గృహానిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా నిర్మించే 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ, వారికి ప్రభుత్వం

మిగతా 2 లో...



## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

- భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీని ప్రారంభించిన ఈవో
- 3న చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం మూసివేత
- 3, 4 తేదీల్లో రామాలయంలో నిత్యకల్యాణాల నిలిపివేత
- 4న రామాలయంలో వసంతోత్సవం, డోలోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు
- ఫిబ్రవరి నెలలో రామయ్యను దర్శించుకున్న 1,99,248 మంది భక్తులు

**భద్రాచలం, మార్చి 1,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం సందర్భంగా రామాలయంలో భద్రాద్రి రామయ్యకు ఆర్జిత సేవల్లో భాగంగా అంతరాలయంలో అభిషేకం నిర్వహించారు. అలాగే స్వర్ణ పుష్పార్చన సేవలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా నిత్యకల్యాణ మండపంలో

మిగతా 2 లో...

## శ్రీ సీతారాముల కళ్యాణం-పట్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించాలి

- దేశ విదేశాల నుంచి భారీగా భక్తుల రాక సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- భద్రత, వైద్యం, తాగు నీరు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , మార్చి 1,ప్రజాజ్యోతి :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక కళ్యాణం, మహా పట్టాభిషేక మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ,

మిగతా 2 లో...

## పాల్గుణ మాస ఆరంభంతో భద్రాచలంలో గోదావరి హారతి వైభవం

**భద్రాచలం కల్చరల్ , మార్చి 1,ప్రజాజ్యోతి :** భక్తుల సత్సంకల్పంతో భద్రాచలం దివ్యక్షేత్రంలోని పుణ్య గోదావరి స్నానఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమం పాల్గుణ మాసంలోకి ప్రవేశించడంతో భక్తుల సంఖ్య మరింతగా పెరుగుతుందని పురోహితుడు వజ్జల రవికుమార్ తెలిపారు.ఆదివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం పరిసర గోదావరి కరకట్ట వద్ద జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. పాల్గుణ శుద్ధ త్రయోదశి ఆదివారం నిర్వహించిన ఈ హారతి విశేషమైనదని, పాల్గుణ మాసం ఆధ్యాత్మికంగా అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు.పురోహితులు పూజా కార్యక్రమాలు ప్రారంభించే ముందు సాయంత్రం 5 గంటల నుంచి బీపీఎల్ పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు



మిగతా 2 లో...

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగ్గదని, భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని మంత్రి ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ .ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని ఆయన అన్నారు . ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు , ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఓ రవి బాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం-పట్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించాలి





(మొదటి పేజీ తరువాయి...)

గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశమున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆదివారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఉదయం 10:30నుండి 12:30 గంటల వరకు స్వామివారి కళ్యాణం, 28వ తేదీన అదే సమయానికి మహా పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఇతర వీవీఐపీలు హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టారుకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. భక్తులకు తాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు, తలంబ్రాలు, ప్రసాదాల పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలకు 20 కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతిరోజు లక్షన్నర లడ్డూలు సిద్ధం చేసి కొరత లేకుండా చూడాలని సూచించారు. వైద్య పరంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 పడకలు, ప్రత్యేక వార్డులు, పర్ణశాలలో కలుపుకుని మొత్తం 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కరకట్ట నుండి కళ్యాణ వేదిక వరకు, దేవాలయ పరిసరాల్లో నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బందిని వినియోగించాలని సూచించారు. ములుగు రోడ్ సహా అన్ని అప్రోచ్ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయాలని ఆర్&బీ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే 500 కెవి సామర్థ్యం గల జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా కట్టుదిట్టమైన కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్యూ బోట్లు, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ శాఖను ఆదేశించారు. మహిళల కోసం ప్రత్యేక దుస్తుల మార్పిడి షెల్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. కళ్యాణం, పట్టాభిషేకం పూర్తయ్యే వరకు భద్రాచలం, సారపాక, ఏటపాక ప్రాంతాల్లోని బార్ దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. పట్టణంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు అందించే అన్నదాన కార్యక్రమాల్లో ఆహార నాణ్యతను ఫుడ్ ఇన్ స్పెక్టర్లు నిరంతరం తనిఖీ చేయాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్లను కీలక ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రత్యేక సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ , సబ్ కలెక్టర్ మృణాలి శ్రేష్ఠ, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, సర్పంచ్ పునేం కృష్ణదొర పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

(మొదటి పేజీ తరువాయి...)



స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీని ప్రారంభించిన ఈవో వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఆలయానికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు ఆలయం పరిసర ప్రాంతంలో ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని దేవస్థానం ఈఓ దామోదర్ రావు ప్రారంభించారు. వేసవి కాలం మొత్తం భక్తులకు నిరంతరం మజ్జిగ అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని దేవస్థానం అధికారులు సూచించారు.

**3న చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం మూసివేత**

మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం మూసివేయనున్నారు. 3న తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతం, ఆరాధన, సేవాకాలం, నివేదన జరిపి ఉదయం 6.30 నుంచి 7.30 వరకు భక్తులను దర్శనాలకు అనుమతించనున్నారు. అనంతరం మధ్యాహ్నిక ఆరాధన జరిపి 8.30కి ఆలయ తలుపులు మూసివేయనున్నారు. తిరిగి రాత్రి 7 గంటలకు తలుపులు తెరిచి ఆలయశుద్ధి, శాంతి హోమం జరిపి ప్రభుత్సోత్సవం, వసంతోత్సవం, అంకురార్పణ జరిపి రాత్రి 8.30 నుంచి దర్శనాలు ప్రారంభించనున్నారు. కాగా 3, 4 తేదీల్లో రామాలయంలో నిత్యకల్యాణాలు నిర్వహించరు.

**4న రామాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో 4న ఫాల్గుణ పౌర్ణమి(హోలీ పౌర్ణమి)ని పురస్కరించుకొని వైకుంఠ ద్వారం వద్ద పసుపు దంచుట, తలంబ్రాలు కలుపుట తదితర కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. అలాగే ఆలయంలో డోలోత్సవం, వసంతోత్సవాలను నిర్వహించనున్నారు.

**ఫిబ్రవరి నెలలో రామయ్యను దర్శించుకున్న 1,99,248 మంది భక్తులు**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాన్ని ఫిబ్రవరి నెలలో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. 2026 ఫిబ్రవరి నెలలో మొత్తం 1,99,248 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, గత సంవత్సరం 2025 ఫిబ్రవరి నెలలో 1,97,860 మంది భక్తులు దర్శించుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది భక్తుల రద్దీ స్వల్పంగా పెరిగినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. స్వామి వారి దర్శనానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

## పాల్గుణ మాస ఆరంభంతో భద్రాచలంలో గోదావరి హారతి వైభవం



(మొదటి పేజీ తరువాయి...)

శ్రీమతి శ్యామల తన శిష్యబృందంతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు హర్షిత, రిషితలు భరతనాట్యం ప్రదర్శించి భక్తులను అలరించారు. అనంతరం గణపతి పూజ, దీపోత్సవం నిర్వహించి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారు. లోకకళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని పురోహితులు తెలిపారు. శాంతి మంత్రాల పఠనం అనంతరం భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, సెనగలు వృద్ధులకు పంపిణీ చేశారు. నదీహారతి కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రిని భద్రాచలం బట్టల దుకాణాల అసోసియేషన్ కు చెందిన సంతోష్, రామకృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణశర్మ, రామాచార్యులు, తేజ, శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొండపల్లి శ్రీధర్ రాజీనామాను ఆమోదించిన సిపిఎం జిల్లా కమిటీ

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**పాల్వంచ, మార్చి 1,ప్రజా జ్యోతి** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు, పార్టీకి లేక ఇచ్చినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీధర్ ఇచ్చిన రాజీనామా లేఖను పరిగణలోకి తీసుకున్న పార్టీ అతని రాజీనామాను వెనక్కి తీసుకునే విధంగా అతనితో చర్చించి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తాను రాజీనామాను వెనక్కి తీసుకోలేనని శ్రీధర్ చెప్పినట్లుగా తెలిపారు ,శ్రీధర్ పార్టీకి ఇచ్చిన రాజీనామా లేఖను తప్పని స్థితిలో పార్టీ జిల్లా కమిటీ ఆమోదించి నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 31 డివిజన్ లో ఓటమి గల కారణాలను పార్టీ సమీక్షిస్తుందని తెలిపారు. జరిగిన పొరపాటులను సమీక్షించుకుని పార్టీ భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పై పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మార్చి 1 నుండి 20వరకు ప్రజా చైతన్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఇందు కోసం పార్టీ శాఖలు, గ్రామ సదస్సులు నిర్వహించాలని శ్రేణులను కోరారు. ఈ సదస్సులో లేబర్ కోడ్ లు, ఉపాధి పథకం మార్పు, రైతాంగ సమస్యలు, విత్తన, విద్యుత్ చట్టాల ను తీసుకురావటం వంటి అంశాలపై ప్రజలలో చైతన్యం తీసుకు రావాలని కోరారు. పట్టణ కమిటీ సభ్యులు నిరంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా రవి కుమార్, పట్టణ నాయకులు సత్య, వాణి, క్రాంతి, మాధవి, కృష్ణమూర్తి, విష్ణు, రహమాన్, యాకుబ్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికలలో మాదిగలకు తీవ్ర అన్యాయం

### రేవంత్ యువసేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు




**పాల్వంచ , మార్చి1, ప్రజా జ్యోతి** ఇటీవల జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని రేవంత్ యువసేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు ధ్వజమెత్తారు, ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూపాల్వంచలోని 27 డివిజన్లో ఒక్క డివిజన్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కార్పొరేటర్లుగా నియమించకపోవడం, మాదిగల నిర్లక్ష్యం చేయడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీన పడిందన్నారు, సిపిఐ పార్టీ మూడు డివిజన్లో మాదిగ సామాజిక వర్గానికి బీఫాములు ఇచ్చి మాదిగల సింపతి పడటం వలన సిపిఐ పార్టీ మెజార్టీతో మేయర్ పదవిని దక్కించుకుందని అన్నారు, ఈ నిర్లక్ష్యం వలన పాల్వంచలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో వలసవాదులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మాదిగ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అవమానాలకు గురిచేస్తూ పదవులకు ,పార్టీలకు దూరం పెడుతున్న సందర్భంలో పత్రికా ముఖంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి, మేధావులకి, ప్రజాస్వామ్య వాదులకు ,మాదిగ సామాజిక వర్గం తరపున ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు, మాదిగల లావణ్య పట్టా భూములు ఉన్నటువంటి 817 సర్వేనెంబర్ భూమి, 727 సర్వేనెంబర్ భూమిలో రేవంత్ నగర్ గా నామకరణ చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ యువసేన నాయకత్వంలో గుడిసెలు ఏర్పాటుచేసి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని గద్దలెక్కించే వరకు పోరాడాలని ప్రజలకు సూచించిన సందర్భాలు కానీ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత వలసవాదులు అగ్రవర్ణాలు ఈ పార్టీలో చేరి సామాజికంగా మాదిగలకు న్యాయం చేయకుండా మాదిగల భూములు గుంజుకున్న భూకబ్జాదారుల్ని పార్టీలో చేర్చుకొని అవమానాలు పరుస్తూ సామాజిక మాదిగ వర్గాన్ని పార్టీకి దూరం పెడుతున్న సందర్భం ప్రజలు గమనించాలని కోరారు.

## "ఐ.యన్.టీ.యూ.సి ఆధ్వర్యంలో బాలు నాయక్ కు ఘన సన్మనం

**పాల్వంచ, మార్చి1, ప్రజాజ్యోతి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ 33 వ డివిజన్ శేఖరాంబంజర్ నుండి కాంగ్రెస్ పార్టి అభ్యర్థిగా విజయం సాధించిన బానోత్ బాలు నాయక్ ను ఆదివారం ఐ.యన్. టీ.యూ.సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐ. యన్. టీ. యూ. సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టికి, ఐ ఎన్ టి యు సి కి బాలు చేసిన సేవలను గుర్తు చేస్తూ,కార్పొరేటర్ గా ఇది ఐ. యన్. టీ. యూ. సి విజయంగా భావిస్తున్నామని కొనియాడారు. భవిష్యత్ లో ప్రజలకు సేవ చేస్తూ మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఐ. యన్. టీ. యూ. సి పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టి నాయకులు బానోత్ రాము నాయక్, 33 వ డివిజన్ కాంగ్రెస్ పార్టి నాయకులు సామా నాయక్, కిషోర్ నాయక్, మాలు నాయక్, నరేష్ నాయక్, గడ్డం సుబ్బయ్య,భూక్య దీప్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొనగాఐ ఎన్ టి సిఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శిగా ఏడు సంవత్సరాలు సేవలందించిన జలీల్ ను హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర మీటింగ్ లో జలీల్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా 33 వ డివిజన్ కార్పొరేటర్ బాలు నాయక్ ఆధ్వర్యంలో జలీల్ ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ ఐ.యన్.టీ. యూ.సి ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు తదితరులు ఉన్నారు.




## వార్డు సమస్యల పరిష్కారమే కర్తవ్యం

### 7వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్



**ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:** వార్డు సమస్యల పరిష్కారమే తన కర్తవ్యం అని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో కౌన్సిలర్ గోపగాని రాజు గౌడ్ ఆధ్వర్యంలో పర్యటించారు. వార్డులోని ప్రతి వీధి, ప్రతి బస్తీ, ప్రతి కుటుంబాన్ని స్వయంగా కలుస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డులో ప్రధానంగా శానిటేషన్, వీధిలైట్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి మా సంకల్పమే తమ పాలకవర్గ బాధ్యత అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ నాయకులు ఖాజా గౌస్ మోహినుద్దీన్, పర్రె శ్రీనివాస్, యండి ఇబ్రహీం, రాజూరి మంజుల, మారగాలి శ్రీనివాస్, శైలేంద్ర వెంకన్న, కంటే రాజు, కాటిక శ్రీను, వాసం రాజేష్, యండి ముజీద్, యండి కలామ్ , రేఖా ప్రసాద్, నేలమర్రి నాగరాజు, కొండపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర లక్ష్మీనారాయణకు ఘన నివాళి



**ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:** సిపిఐ సీనియర్ నాయకుడు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర లక్ష్మీనారాయణ శనివారం ఉదయం అనారోగ్యంతో ఉస్మానియా హాస్పిటల్ లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ లు ఆదివారం తాండ్ర లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఖాసిం, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, ఆలం రాఘవేంద్రరావు, ఉడుత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చారని ఉపాధి పని ఆపుతారా?

### పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోవాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**పాల్వంచ ,మార్చి1, ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు ఉపాధి పనులు ఇవ్వకుండా అపడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు,ఆదివారం పాల్వంచలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముడిపెట్టి పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా చేయడం కోసం కుట్ర పూరితంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు, వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టాన్ని కార్పొరేట్ల ప్రయోజనం కోసం తీసుకువచ్చారని ఆయన విమర్శించారు, గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు, ఉపాధి గ్యారంటీ ఇచ్చే చట్టాన్ని ఏకపక్షంగా పార్లమెంటు లో ఎటువంటి చర్చ జరపకుండా ఆమోదించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు,కార్పొరేట్లకు వందల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడానికి కేటాయించే నిధుల్లో నలబై శాతం తగ్గించడం సిగ్గు చేటన్నారు.కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలతో ఆందోళన, పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపాలని, బుల్డోజర్లతో కందకాలు త్రవ్వడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు, చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, శెట్టి వినోద జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్,జంగిలి వెంకటరత్నం, అబీద,రావుజ,తేజావత్ వెంకన్న,సోలం నాగరత్నం,గండమాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం

## చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం





**ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:** నూతనంగా ఎన్నికైన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు, వైస్ చైర్మన్ పెండేల రాజు, కాంగ్రెస్ నాయకుడు పెండేల హరికృష్ణ, వార్డు కౌన్సిలర్లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పర్రే శ్రీనివాస్ స్వర్ణలత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిలో నూతన పాలకవర్గం మార్క్ చూపించాలని పర శ్రీనివాస్ స్వర్ణలత దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవ రావు, కాంగ్రెస్ నాయకులు ఎల్ కృష్ణ, పందిళ్ల వెంకన్న, బట్టు నగేష్, ఖాజా గౌస్ మొహినుద్దీన్, వాంకుడోత్ వీరన్న, రేళ్ళ రవి, కంటే రాజు, చిలక సైదులు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, నేలమర్రి నాగరాజు, కొండపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**చర్ల ఏంఆర్పీఎస్ మండల కమిటీ**

**చర్ల,మార్చ్ 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు ఆరోపించారు .ఈ సందర్భగాచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ రాజా మాదిగ మాట్లాడుతూభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని స్థానిక అంబేద్కర్ నగర్ గ్రామంలో గుద్దేటి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగాతమఅమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు కన్నీటి నివాళులు త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదు అని పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదు అని జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించిందిఅది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది అని ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు అని నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని ప్రమాణం చేశాం అని ఆ ప్రమాణం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చాం ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళులు అర్పిద్దాం అని వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదాం అని అన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నం రామ్మూర్తి మచ్చ బుజ్జిబాబు. వికలాంగుల సంఘం అధ్యక్షుడు రేగళ్ల సుధాకర్. గుద్దేటి నాగరాజు.ఎల్లయ్య వల్లపోగు భూపతి. వెంకటేష్ .మురళి జయరాం తదితరులు పాల్గొన్నారు.



# పినపాక మండలంలో ఇటుక ధరల దందా

**ఇందిరమ్మ ఇండ్లను ఆసరాగా చేసుకున్న వ్యాపారులు**



**పినపాక, మార్చి 1(ప్రజాజ్యోతి):** పేదల ఇల్లు కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కొందరు వ్యాపారులకు మాత్రం బంగారు బాతుగా మారింది. మండలంలో భారీగా ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావడంతో, ఇటుకల ధరలను ఇష్టానుసారంగా పెంచుతూ లబ్ధిదారులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఒక్కో యార్డు ఒక్కో రేటు... నియంత్రణ లేక గందరగోళం**

పినపాక మండలంలోని ఇటుక యార్డుల వద్ద స్థిరమైన ధరల జాబితా లేకుండా, ఎవరికి తోచినట్లుగా ధరలు చెప్పడం సాధారణమైపోయింది. పక్క మండలాల్లో తక్కువ ధరకు లభిస్తున్న ఇటుకలు, ఇక్కడ మాత్రం అధిక ధరలకు విక్రయించబడుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

**ప్రభుత్వ సాయం సరిపోని పరిస్థితి**

ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలతో సరిపోవడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. దీంతో చాలామంది అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

**అధిక ధర – నాసిరకం సరుకు?**

అధిక ధరలు వసూలు చేస్తున్నప్పటికీ, సరఫరా చేస్తున్న ఇటుకల నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సులభంగా విరిగిపోతున్న ఇటుకలు ఉపయోగించడం వల్ల నిర్మాణ బలం దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**బిల్లులు లేకుండా విక్రయాల ఆరోపణలు**

బిల్లులు ఇవ్వకుండా నగదు లావాదేవీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది పన్ను నిబంధనలకు విరుద్ధమని ప్రజలు చెబుతున్నారు.

**అధికారుల జోక్యం ఎప్పుడూ?**

ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ధరల నియంత్రణ లేకపోవడం వల్ల కొందరు వ్యాపారులు పరిస్థితిని పూర్తిగా తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని

**పేదల ఇల్లు కల నెరవేరాలా? లేక దోపిడీకి బలి కావాలా?**

ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని కొందరు లాభాల సాధనంగా మార్చే ప్రయత్నాలను వెంటనే అరికట్టాలని, లేకపోతే పేదల ఇల్లు కల మళ్లీ దూరమయ్యే ప్రమాదం ఉందని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## జర్నలిస్ట్ కప్ 2026 విజేతగా బిటిపీఎస్ జట్టు

**రన్నర్స్ గా నిలిచిన ఏడూళ్ల బయ్యారం పోలీస్.**

**విజేతలకు బహుమతులు అందజేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి**




**పినపాక,మర్చి 01(ప్రజాజ్యోతి ):** పినపాక ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో గత ఐదు రోజులుగా ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ మైదానంలో నిర్వహించిన జర్నలిస్ట్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో బిటిపీఎస్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ప్రతిష్టాత్మక పోటీలో పోలీస్ జట్టు చివరి వరకు ధైర్యంగా పోరాడినప్పటికీ తృటిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత 8 ఓవర్ల లో 82 పరుగుల భారీ స్కోరు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టులో వెంకట్ 46 పరుగులు చేయగా, ఓపెనర్ గట్ల నవీన్ 26 పరుగులు చేయడంతో భారీ స్కోర్ చేసింది. లక్ష్య చేధనకు దిగిన పోలీస్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా, మధ్యవరుస బ్యాట్స్‌మెన్లు పోరాటపటిమ చూపించారు. అయితే చివరి ఓవర్లలో ఒత్తిడిని తట్టుకోలేక మ్యాచ్‌ను కోల్పోయారు.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి అతిదులతో కలిసి విజేతలకు బిటిపీఎస్ జట్టుకు ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పోలీస్ జట్టుకి రన్నరప్ ట్రోఫిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పన్నెండు సంవత్సరాలు గా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్ కి సహాయ సహాకారాలు అందించిన ప్రజాప్రతినిధులు,అధికారులు, జర్నలిస్టులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడాపోటీల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం టోర్నమెంట్ ప్రత్యేకత అని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోస్ట్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పగడాల సతీష్ రెడ్డి స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బూరా శంకర్, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనపా భరత్, కొంపెల్లి సంతోష్, బుయ్యవరపు భాస్కర్ గంగిరెడ్డి సతీష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక







**చర్ల, మార్చ్ 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రాంగణం కళాభవన్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు అత్యంత వైభవంగా నిర్వహించారు . పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ ,చైర్మన్ డా. ప్రతిభ, డైరెక్టర్ శాస్త్రి ఉపాధ్యాయ బృందం రాహుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.ముఖ్య అతిధి మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాబోయే పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల వ్యవస్థాపకరాలు డా. ప్రతిభ ప్రసంగిస్తూ విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, నైతిక విలువలతో కూడిన విద్యే అసలైన సంపదని పేర్కొన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వి.పి.సి. శాస్త్రి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని భరోసా ఇచ్చారు.ప్రిన్సిపాల్ వర్మరాజు విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో తొమ్మిదవ తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ జ్ఞాపికలను అందజేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ పాఠశాల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో కొసరాజు హరి చరణ్,సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహ రావు, గురజాల రామారావు,బోసు బాబు, క్రాంతి కుమార్, ఉస్మాన్, సునీత, శ్రీధర్ బాబు, ఆనంద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నప్రెడ్డిపల్లిలో ఘనంగా శ్రీ బాలాజీ బ్రహ్మోత్సవాలు

- కొత్త ఉత్సవ విగ్రహా లకు అభిషేకాలు, అలం కరణలు వైభవంగా
- సంతానప్రాప్తి కోసం గరుడ ప్రసాదం స్వీక రించిన దంపతులు





**అన్నప్రెడ్డిపల్లి, మార్చి 1, ప్రజాజ్యోతి:**<అన్నప్రెడ్డిపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండో రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం కార్యక్రమాలు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా సంతానం లేని దంపతులకు విశిష్టమైన గరుడ ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారి ఆశీస్సులతో సంతానం కలుగుతుందని విశ్వసిస్తూ అనేక గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రసాదం స్వీకరించారు. ఈ సంవత్సరం కొత్తగా ఉత్సవ విగ్రహాలను ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బేరి పూజ, దేవతా ఆహ్వానం కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులతో సహస్రనామార్చన నిర్వహించగా, ఈ పూజ ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. యథావిధిగా సాయంత్రం 7 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమాలలో శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ ఈవో పాకాల వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణచందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వనమా గాంధీ, మహిళా భక్తులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు. స్వామివారి భక్తులు, గ్రామ ప్రజలు ఉత్సవాలను విజయవంతం చేశారు.

## స్కార్పియో కారు ను ఢీకొన్న ఇసుక లారీ



**టేకులపల్లి, మార్చి 1, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంక్ సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన ఆగి ఉన్న స్కార్పియో కారును వెనుక నుంచి వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ఢీకొన్న ప్రభావంతో కారు ముందుకు దూసుకెళ్లి సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని బలంగా తాకింది. ప్రమాద సమయంలో కారులో ఉన్న కొత్త తండా మాజీ సర్పంచ్ పాపా నాయక్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఇరు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.<

## 1వ డివిజన్ లో ప్రజా దర్బార్

- ప్రజల సమస్యల పరిష్కార దిశగా కార్పొరేటర్ సీరపు.సుగుణ రెడ్డి



**పాల్వంచ, మార్చి1, ప్రజాజ్యోతి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ ఒకటవ డివిజన్ లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఆదివారం బొల్లోరుగూడెం లో కార్పొరేటర్ సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల నుండి అపరిష్కృత సమస్యల పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ కు సమస్యలను వినతి పత్రరూపంలో విన్నవించారు.ఈ సందర్భంగా కర్పొరేటర్ సుగుణ రెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, త్వరితగతిన మీరు తెలియచేసిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గల్లా.శోభన్ బాబు ,బాడిశ శంకర్ రావు, కేశబోయిన కోటేశ్వరరావు ,కోరెగట్లువెంకటనారాయణ, పావని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల్ని ఆదుకోండి

- పోడు భూముల సమస్యను పరిష్కరించండి.. ఎమ్మెల్యే జారేకి వినిపించిన ఆదివాసీ గిరిజనులు
- పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అశ్వారావుపేట, మార్చి 01, ప్రజాజ్యోతి :**గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడుభూముల సమస్యను పరిష్కరించి, ఆదివాసి బిడ్డలని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలిసి వినతి పత్రం అందించారు. మండలంలోని ముద్దుల మడ గ్రామపంచాయతీ పరిధిలోని ఉడుముల బండ రాళ్లవాగు మధ్య గుంపు గ్రామాల ఆదివాసి గిరిజనులు గత 30 ఏళ్లుగా ఈ భూములు సాగు చేసుకుంటున్నారని వాటి నుంచి వారిని వేరు చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని ఎమ్మెల్యే జారేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్, అమర్లపుడి రాము, పివైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్ రావు, స్థానిక నాయకులు కనితి మల్లేష్, కనితి సీతారాములు, భీమయ్య, వీరయ్య,నరేష్, ఆదమయ్య, నంద తదితరులు పాల్గొన్నారు

## అధిక లోడు.. మద్యం మత్తులో.. కరెంటు స్తంభాలకు ఢీ



**చంద్రుగొండ మార్చి 1, ప్రజాజ్యోతి :** చంద్రుగొండ మండలం గానుగపాడు వద్ద ఆదివారం సాయంత్రం ఒక అశోక్ లేలాండ్ వాహనం అదుపు తప్పి కరెంటు డీబీని ఢీకొట్టింది. స్థానికుల సమాచారం ప్రకారం వాహనం అధిక లోడుతో ఉండడంతో పాటు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. వాహనం నేరుగా విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ బాక్స్‌ను గుద్దడంతో ఒకేసారి మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. భారీ శబ్దంతో స్తంభాలు కూలిపోవడంతో అక్కడి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. అదే సమయంలో కరెంట్ ఉంటే ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగి ఉండేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గానుగపాడు పరిసర ప్రాంతాల్లో గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని మరమ్మత్తు పనులు చేపట్టారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన జిల్లా నాయకులు



**టేకులపల్లి, మార్చి01, ప్రజాజ్యోతి:** మండలంలోని బర్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా మంజూరైన కాంతూ ఇంటి నిర్మాణాలను ఆదివారం ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పరిశీలించారు.పూరి గుడిసెలో నివసించిన తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు.సొంతింటి కల నెరవేరినది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, వీరభద్రం, సర్పంచ్ చింత కళ్యాణ్, నాయకులు సర్దార్, మెహన్, ఈసాల రవి, అంజి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయం: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , మార్చి 1,ప్రజాజ్యోతి :**గిరిజన లంబాడీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుంచి రైల్వే స్టేషన్ మీదుగా ఎదురుగడ్డ వరకు లంబాడీ సంస్కృతి, సంప్రదాయ నృత్యాల నడుమ భారీ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించారు. అనంతరం ఎదురుగడ్డలో మహాభోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి లంబాడీ సంప్రదాయ పద్ధతిలో మహాభోగ్ భండారో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. లంబాడీల ఆదర్శమూర్తిగా ఆయన చూపిన మార్గం భావితరాలకు దిశానిర్దేశమని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని తండా తండాలో ఘనంగా జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ భవనంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ఠించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సేవాలాల్ ఆలయం, బంజారా భవన్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఉప మేయర్ లలిత కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మాలోత్ విఘ్నేష్ నాయక్, నాగ సీతారాములు, మండే వీరహనుమంతరావు, అర్జున్ రావు, న్యాయవాది రమేష్ నాయక్, వైస్ చైర్మన్ ప్రసాద్ నాయక్, హతీరామ్, గద్దం శ్రీనివాస్, వీరన్న, లావూరి శ్రీనివాస్, ప్రేమ్ చంద్, భోజ్యా నాయక్, దేవ్ సింగ్, ఎదురుగడ్డ సర్పంచ్ బట్టు అరుణ్ నాయక్, ఉప సర్పంచ్ భూక్య జయ, జేఏసీ ప్రధాన కార్యదర్శి ధారావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, భట్టు జంకీలాల్, కృష్ణ, కార్పొరేటర్లు డాక్టర్ స్వప్న, లచ్చిరాం, రతన్ లాల్, కుమార్ లాల్, శంకర్, సాయి కృష్ణ, చంటి, నాగరాజు, సురేష్, దుర్గ ప్రసాద్, రమేష్ బాబు, సేవ్య, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్‌డీఎం, ప్రత్యేక సహాయ ఏజెంట్ కోర్టుల రద్దు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి: న్యాయవాదుల సంఘం

- మంత్రి పొంగులేటి స్పందన – రెవెన్యూ కార్యదర్శితో సమీక్షిస్తామని హామీ



**భద్రాచలం,మార్చి 1,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌లు , గవర్నర్‌కు ప్రత్యేక సహాయ ఏజెంట్ (మొబైల్ కోర్టు)లను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 70ను వెంటనే వెనక్కి తీసుకొని, యథాతథంగా కొనసాగిస్తూ మరింత పటిష్ట పరచాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూ హక్కులు, వివాదాల పరిష్కారం, ప్రత్యేక చట్టాల అమలులో ఈ కోర్టుల పాత్ర కీలకమని, వాటి రద్దుతో గిరిజనులకు న్యాయ పరిరక్షణ దెబ్బతింటుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై రెవెన్యూ కార్యదర్శితో త్వరలోనే సమీక్ష నిర్వహించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని పునఃపరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వి. ప్రసాద్ రావు, భద్రాచలం యూనిట్ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్, కార్యదర్శి పాయం రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ లో నేడు గిరిజన దర్బార్ :ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, మార్చి 1,ప్రజాజ్యోతి :** ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు. గిరిజనులు తమ భూమి, ఉపాధి, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు.సంబంధిత అధికారులు ఉదయం 10.30గంటలకు సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరై గిరిజనుల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## భద్రాచలంలో నేడు ప్రజావాణి కార్యక్రమం

- ప్రజలు సమస్యలు సమర్పించాలి: తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**భద్రాచలం, మార్చి 1,ప్రజాజ్యోతి :** భద్రాచలం లో నేడు ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:00గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు నేరుగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ కోరారు.

# రంగుల పండుగ తేదీ లో తర్జనభర్జన

- హోలీ 3నా? 4నా?
- గ్రహణంతో గందరగోళం
- భక్తుల్లో సందేహ సందడి
- భిన్న అభిప్రాయాలు వెళ్లబుచ్చుతున్న పండితులు.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 01, (ప్రజా జ్యోతి):** భారతీయ సంస్కృతిలో రంగుల పండుగగా పేరు గాంచిన హోలీకి ప్రత్యేక స్థానం ఉంది. వసంత ఋతువు ఆగమనానికి చిహ్నంగా భావించే ఈ పండుగ ప్రేమ, ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది. యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా గడుపుతారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే వారం రోజుల ముందుగానే పండుగ వాతావరణం నెలకొంటుంది. ఆడపడుచుల ఆటపాటలు, చిన్నారుల జాజర గీతాలతో గ్రామాలు మార్మోగుతుంటాయి.

చెట్లకు కొత్త ఆకులు తొడిగే ఈ వసంత కాలంలో హోలీ కొత్త ఆరంభాలకు సంకేతంగా భావించబడుతుంది. గ్రామ దేవతల ఆలయాల్లో కామదహనం నిర్వహించడం, బంధుమిత్రులతో కలిసి రంగుల సంబరాలు చేసుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మన రాష్ట్రంలో చాలాచోట్ల రెండు రోజుల పాటు హోలీ వేడుకలు జరుపుకుంటారు.

### ››› హోలీ తేదీపై సందిగ్ధత

ఈ ఏడాది హోలీ పండుగ ఏ రోజు జరుపుకోవాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. కొందరు మార్చి 3న జరుపుకోవాలని సూచిస్తుండగా, మరికొందరు మార్చి 4వ తేదీనే సరైనదని అభిప్రాయపడుతున్నారు.మార్చి 3న చంద్రగ్రహణం సంభవించనున్న నేపథ్యంలో కొంతమంది భక్తులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా గ్రహణ దినాల్లో సూతక కాలం పాటించి శుభకార్యాలను నివారించాలనే అభిప్రాయం ఉండటంతో హోలీ వేడుకలపై చర్చ మొదలైంది.

### ››› పండితుల విభిన్న అభిప్రాయాలు

ఒక వర్గం పండితుల ప్రకారం, గ్రహణం భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఎలాంటి ప్రభావం చూపదని తెలిపారు. అందువల్ల మార్చి 3ననే హోలీ పండుగను నిర్వహించుకోవచ్చని వారు స్పష్టం చేశారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.అయితే మరో వర్గం పండితులు మాత్రం గ్రహణ తిథి, పౌర్ణమి సమయం, సూతక కాలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్చి 4న హోలీ జరుపుకోవడం శ్రేయస్కరమని అభిప్రాయపడుతున్నారు. శాస్త్రోక్త విధానాల ప్రకారం నిర్ణయించిన ముహూర్తాన్ని అనుసరించడం మంచిదని వారు వివరించారు.

రంగుల పండుగ హోలీ ఆనందం, ఐక్యతకు ప్రతీక. పండితుల విభిన్న అభిప్రాయాల నేపథ్యంలో ప్రజలు తమ ప్రాంతీయ ఆనవాయితీలు, విశ్వాసాలను అనుసరించి పండుగను జరుపుకోవచ్చు. అపోహలకు తావులేకుండా, పరస్పర గౌరవంతో, సహజ రంగులను ఉపయోగిస్తూ హోలీ సంబరాలను సార్థకం చేసుకోవాలని సూచిస్తున్నారు. వసంత వేళ ప్రతి ఇంటిలో ఆనంద రంగులు విరియాలని ఆకాంక్షిద్దాం.

# అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

- ప్రపంచ దేశాలకు ముప్పు
- పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి స్పందించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్



**భద్రాచలం, మార్చి 1,ప్రజాజ్యోతి :** అమెరికా ఇజ్రాయిల్ యుద్ధంన్మాదం ప్రపంచ దేశాల శాంతికి తీవ్ర ముప్పని పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చందర్రావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. అమెరికా ఇజ్రాయిల్ మూకుమడిగా ఇరాన్ పై దాడి చేయటం అత్యంత దుర్మార్గమని అన్నారు. అమెరికా ఓ ప్రణాళిక ప్రకారం కుట్రపూరితంగా ఇరాన్ పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని హత్య చేశారని ఏజే రమేష్ ఆరోపించారు. ప్రపంచ దేశాలకు బాసుగా ఎదగాలన్న లక్ష్యంతోనే ప్రశ్నించిన దేశాలపై దాడులకు ట్రంపు దిగుతున్నాడని ఆరోపించారు. నోబెల్ శాంతి బహుమతికి అరుహణ్ణి అని ప్రకటించుకున్న అమెరికా అధ్యక్షుడు ఇరాన్ వెనిజులా వంటి దేశాలపై దాడులకు దిగి ప్రపంచానికి ఏం సంకేతాలు అందిస్తున్నారో చెప్పాలని కోరారు. ఒక దేశ అధ్యక్షుని హత్య చేయడంతో పాటు ఒక దేశ అధ్యక్షుడిని అక్రమంగా నిర్బంధించి ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని అమెరికా అధ్యక్షుడు వ్యూహాలు పన్నుతున్నారని అన్నారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంపై మోడీ నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని ఏజ్ రమేష్ ఎద్దేవ చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించాలని చర్చల ద్వారా యుద్ధాన్ని ఆపాలని కోరారు. ఇరాన్ పై జరుగుతున్న ఏకపక్ష దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇరాన్ పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపడంతో పాటు వెనుజుల అధ్యక్షుడిని గౌరవప్రదంగా విడుదల చేయాలని ఏజ్ రమేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి పాల్గొని మాట్లాడగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి , పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, కుంజా శ్రీనివాస్, ఎస్. అజయ్ కుమార్, జీవన జ్యోతి, నకిరేకంటి నాగరాజు, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, ధనకొండ రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**చర్ల, మార్చ్ 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ (టీజిఎంఎస్ఐడీసి )నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ, వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు . వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగ్గదని, భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని మంత్రి ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని ఆయన అన్నారు .ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఓ రవి బాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, అన్ని శాఖల జిల్లా అధికారులు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## దమ్మపేట మండల మేర (దర్జీ) సంఘానికి నూతన కమిటీ ఎన్నిక

### సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా అజయ్, నాగరాజు

**దమ్మపేట, మార్చి 1 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల మేర (దర్జీ) సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులుగా రావెల్లి అజయ్ కుమార్, గట్ల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంకంపాలెం గండి ముత్యాలమ్మ ఆలయం వద్ద నిర్వహించిన సంఘ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.పాత కమిటీ కాలపరిమితి ముగియడంతో సభ్యుల సమక్షంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావెల్లి అజయ్ కుమార్, కార్యదర్శిగా గట్ల నాగరాజు, కోశాధికారిగా మేడిది శ్రీను బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా గట్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా నిమ్మల వెంకటేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా వాన రాసి తాతారావు, కార్యవర్గ సభ్యులుగా రాఘవులు, తాతారావు, వెంకన్న, గట్ల రాంబాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, సభ్యుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు, గౌరయ్య, కోటేశ్వరరావు, గట్ల సతీష్, సురేష్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గారం గ్రామ పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### పాఠశాల, చెరువుల అభివృద్ధికి హామీ



**దమ్మపేట, మార్చి 1 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలోని జగ్గారం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా బూరుగుగుంపు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన, అక్కడి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నారు.పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడమే కాకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ పరిధిలోని చెరువులకు పూడిక తొలగింపు పనులు చేపట్టి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక నాయకులు కారం శ్రీరాములు కోరగా, సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం బూరుగుగుంపు గ్రామానికి చెందిన ఉప్పు చిన్న వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందగా, వారి పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంకా జానకీరాముడు, ఉపసర్పంచ్ వాడే రామ్మూర్తి, కారం శ్రీరాములు, సోయం వెంకటేశ్వరరావు, సోయం వసంతరావు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయండి

### కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**భద్రాచలం కల్చరల్ , మార్చి 1,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక కళ్యాణం, మహా పట్టాభిషేక మహోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై జరిగిన సమీక్ష సమావేశానికి గైర్హాజరైన ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం)పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, భక్తుల రవాణా సౌకర్యం అత్యంత ప్రాధాన్యమైన అంశమని, అలాంటి కీలక సమావేశానికి సంబంధిత అధికారి హాజరుకాకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని అన్నారు. వెంటనే ఆ ఆర్టీసీ డీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేసి, గైర్హాజరు కారణాలపై సమగ్ర వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు స్పష్టం చేశారు.ఈ నెల 27న జరిగే స్వామివారి కళ్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకానికి దేశ విదేశాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కళ్యాణ మండపానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీపై ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కూడా రాకపోకలు సజావుగా సాగేందుకు అదనపు సర్వీసులు నడపాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్ స్టాండ్ లు, తాత్కాలిక నిలయాలు, పార్కింగ్ ప్రదేశాల్లో స్పష్టమైన మార్గదర్శక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, మహిళలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆదేశించారు.అలాగే, భవిష్యత్తులో ఇలాంటి కీలక సమీక్ష సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి హెచ్చరించారు